A PROGRAMME

On

Awareness & Interactive Session

Resource Persons

Sri V. Vidyasagara Naidu, IPS, Hyd.

&

Sri D. Dinesh Aditya, IRS (IT) Hyd.

On: 24-08-2016

Organized by

HRD CENTRE

(Skill Development & Placement Cell)

SRI Y N COLLEGE NARSAPUR

A Programme on "Awareness & Interactive session with CIVIL SERVICES TOPPERS Sri V. Vidyasagara Naidu, IPS, Hyd. Sri D. Dinesh Aditya, IRS (IT) Hyd. For Degree final year students on: 24-8-2016

SERACTIVE SESSION WITH
L SERVICES TOPPERS (2015)
On 24-08-2016

NEWS PAPER CLIPPINGS

పశ్చిమగోదావరి | గురువారం | ఆగస్టు | 25 | 2016 సాక్షి

సదస్సులో మాట్లాడుతున్న విద్యాసాగర్ నాయుడు

కష్టపడి చదివితే సివిల్స్‌లో విజయం

నరసాపురం : లక్ష్యంతో కష్టపడి చదువుతూ ముందుకెళితే సివిల్స్‌లో విజయం సాధించవచ్చని 2015 ఐఏఎస్ టాపర్ వి.విద్యాసాగర్‌నాయుడు సూచించారు. బుధవారం స్థానిక వైఎన్ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు సివిల్స్‌లో మెళకువలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాసాగర్ నాయుడుతో పాటు, ఐఆర్ఎస్ టాపర్(హైదరాబాద్) దిండ్ల దినేష్ కూడా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సివిల్స్ పరీక్షలకు ఎలా తర్ఫీదు పొందాలి అనే విషయాలను వివరించారు. విద్యార్థుల ప్రశ్నలకు తమదైన రీతిలో సమాధానాలు ఇచ్చారు. నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకెళితే ఐఏఎస్, ఐపీఎస్‌లు సాధించవచ్చని సూచించారు. వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, పీజీ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఎన్.చింతారావు, డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్, టేలర్ హైస్కూల్ కరస్పాండెంట్ పి.జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

ఈనాడు పశ్చిమగోదావరి గురువారం 25 ఆగస్టు 2016

మాట్లాడుతున్న విద్యాసాగర్‌నాయుడు

కష్టపడితే సివిల్స్ సాధించడం కష్టం కాదు

వైఎన్ కళాశాల వీధి(నరసాపురం పట్టణం), న్యూస్‌టుడే: విద్యార్థులు సరైన ధృక్పథంతో కష్టపడి చదివితే సివిల్స్ సర్వీస్‌కు ఎంపిక కావడం కష్టమైన విషయం కాదని 2015 సివిల్స్ విజేత వి.విద్యాసాగర్‌నాయుడు పేర్కొన్నారు. స్థానిక వైఎన్ కళాశాలలో బుధవారం విద్యాసాగర్‌నాయుడు(ఐపీఎస్), డి.దినేష్(ఐఆర్ఎస్) సివిల్స్ ఎంపికపై అవగాహన సదస్సు నిర్వహించారు. సివిల్స్ విజేతలు ఇద్దరూ మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు వారు సన్నద్ధమైన తీరు, ఎంచుకున్న విధానాలు, మార్గాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, బీఈడీ కరస్పాండెంట్ పోలిశెట్టి రఘురామారావు, డాక్టర్ ఏఆర్ఎస్ కుమార్, డాక్టర్ ఎన్.చింతారావు, పోతుల జగన్మోహనరావు, డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.